# అనుకున్నాడు

మల్లాది వెంకటకృష్ణ మూర్తి

మహేష్ తను చేయబోయే ఉద్యోగం గురించి చాలా అనుకున్నాడు. మొట్టమొదట, ఇళ్ళు కాలుతుంటే ఎర్రరంగు ఫైరింజన్ కారులో వచ్చి ఇళ్ళని ఆర్పే వుద్యోగులని చూసి అలాంటి ఉద్యోగి అవాలనుకున్నాడు, తన ఎనిమిదేళ్ళప్పుడు.

స్కూల్ నుంచి తిరిగి వస్తూంటే, కొన్ని గుడిసెలు అంటుకొని మండుతూండటం గమనించి ఆగిపోయాడు. గందరగోళం. హడావిడి. అరుపులు. గోల.

హఠాత్తుగా గణగణ గంట మ్రోగించుకొంటూ వచ్చిందో ఫైరింజన్. దాంట్లోంచి కాకీ రంగులో ఉన్న మనుషులు కింద కురికి గొట్టాలతో నీళ్ళని చిమ్ముతూ అగ్నిని ఎదుర్కొన్నారు.

వాళ్ళరాక, వాళ్ళ విజయం ఎంతో ఉత్సాహ పరిచాయి మహేష్ని. ఇళ్ళలో వాళ్ళు, వాళ్ళకి సంతోషంతో తమ కృతజ్ఞతలు తెల్పుకుంటూంటే, 'పెద్దయితే నేను ఫైర్ఇంజన్ డిపార్ట్మెంట్లో చేరతాను'' అనుకున్నాడు.

ఇండియా. చైనాల మధ్య యుద్ధం వచ్చింది. రోజూ పేపర్ల నిండా భారత సైనికులు యుద్ధ రంగంలో ప్రదర్శించే సాహస కృత్యాలు కనపడుతుండేవి. అప్పుడు అనుకున్నాడు, - పద్నాలుగో ఏట. పెద్దయ్యాక సైనికుడిగా ఉద్యోగం సంపాదించాలని.

పరీక్షలయాక, పెద్దమ్మ వాళ్ళ ఊరు వెళ్ళాడు, తండ్రితో. రైలింజన్ దగ్గరే నిల్చున్నాడు, కుతూహలంగా చూస్తూ. రైలు బయలుదేరాక, అంత పెద్ద రైలుని, అన్ని వందల మంది ప్రయాణీకులని తీసుకు వెళ్ళే రైలింజన్ డ్రయివర్ ఉద్యోగం తనకు వస్తే బావుండును అనుకున్నాడు. తన పదహారో ఏట.

తమ ప్రక్కింట్లో కొత్తగా అద్దెకి వచ్చిన కుటుంబంలోని ఓ అమ్మాయి రేడియోలో పని చేస్తూందని విన్నాడు.

ఆ అమ్మాయి కంఠం లెక్క లేనన్ని సార్లు విన్నాడు, రేడియోలో. పెద్దయ్యాక తనుకూడా రేడియో ఎనౌన్సర్ ఉద్యోగం చేయాలి అనుకున్నాడు మహేష్, పద్దెనిమిదేళ్ళప్పుడు. తన గొంతు తను ఎన్నడూ వెళ్ళలేని ప్రాంతాలలో కూడా వినబడుతుంది అప్పుడు, అనుకొన్నాడు గర్వంగా.

తన బాబాయి కొడుకుతో హోటల్కి వెళ్ళినప్పుడు బిల్లుచెల్లిస్తూ, పర్సులోంచి కొత్త ఒక్క రూపాయల కట్టని వాడు తీయటం గమనించాడు. అప్పుడు అనుకున్నాడు తను కూడా బాబాయి కొడుకులా బేంక్లో క్లర్క్గా ఉద్యోగం సంపాయించాలని.

షేక్స్పియర్ వ్రాసిన 'కింగ్ లియర్' ఎంతో శ్రావ్యంగా, - వినాలనిపించేటట్లుగా, కుతూహలంగా పాఠం చెప్పే ఇంగ్లీష్ టీచర్ క్లాసులో, గొడవ చేసే విద్యార్థులు కూడా నిశ్శబ్దంగా, లీనమై వినేవారు పాఠాన్ని, ఆయనలోని టీచింగ్ కెపాసిటీని మెచ్చుకొని. తన

కూడా లెక్చరర్‌గా అవాలనుకున్నాడు గ్రాడ్యుయేషన్‌లో.

ఆర్థిక పరిస్థితులు అట్టే అనుకూలించకపోయినా, యం. ఏ. లిటరేచర్ సెకెండ్ క్లాస్‌లో పేసయ్యాడు మహేష్. తర్వాత మహేష్ చాలా ఉద్యోగాలకి అప్లికేషన్లు పెట్టాడు. తను కోరుకున్న ప్రతి ఉద్యోగానికి తనకి అర్హత ఉండటంతో అప్లికేషన్లు పెట్టుకుని కొన్ని ఇంటర్వ్యూల కెళ్ళాడు.

తను అనుకోని ఉద్యోగాలకి కూడా అప్లికేషను పెట్టుకుని కొన్ని ఇంటర్వ్యూలకి వెళ్ళాడు.

మహేష్ పెద్ద కోరికలు కోరలేదు. కలెక్టర్ అవాలనుకోలేదు. క్లర్క్ అవాలను కున్నాడు. డాక్టర్ అవాలను కోలేదు. ఫైర్‌మన్ అవాలనుకున్నాడు. ఏక్టర్ అవాలను కోలేదు. కేవలం సైనికుడయితే చాలనుకున్నాడు.

కాని ఎన్నడూ జీవితంలో అనుకోని ఉద్యోగంలో చేరాడు - మహేష్. పరిస్థితులు ఆ ఉద్యోగానికి తప్పని సరిగా దారి తీయించాయి. ఆర్థిక పరిస్థితుల ముందు ఎవరయినా తల వంచక తప్పదు అని అనుకొన్నాడు. అందుకే రిక్షా పుల్లర్ అయాడు మహేష్! (ఆ తర్వాత అతని రిక్షాలో రైలింజన్ డ్రైవర్లు, బేంక్ క్లర్కులు, సైనికులు, లెక్చరర్లులాంటి అనేక మంది ప్రయాణం చేసారు.)

''నవల మానవుని మనోదండిని కీర్తిస్తుంది, వివేచన జరుపుతుంది. కనకనే అది మన సాంస్కృతిక జీవితానికి ఒక విధంగా సంగ్రహమూ, సారరూపమూను.'' (లియొనిల్ ట్రిల్లింగ్)

# బెర్టోల్ట్ బ్రెఖ్ట్

## ఛలోక్తులు, సూక్తులు

ఛలోక్తులతోనూ, చమత్కారాలతోనూ వక్యాన్ని సూటిగా చెప్పడం బెర్టోల్ట్ బ్రెఖ్ట్ ప్రత్యేకత. జర్మన్ మాతృక నుండి శ్రీ కాట్రగడ్డ గంగయ్య సేకరించినవి కొన్ని :

### భూస్వామి భూమి విరాళం

1908 సంవత్సరం. ఫిన్లండ్‌లో బాగా చలిగా వున్న రాత్రి. భూస్వామి గారు పక్క ఊరికి వెళ్ళవలసిన పని పడింది. గడ్డకట్టుక పోయిన పెద్ద సరస్సుమీద నడుచుకుంటూ పోవాలి. ఆ మంచుగడ మీద 12 కిలోమీటర్లు నడవాలి. మధ్యలో ఎక్కడో గండిపడి వుందని తెలిసింది. ఖచ్చితంగా ఫలానా చోట పడిందని తెలియదు. పాలికాపు నౌకడిని భూస్వామి తన ముందుగా నడిపించి, తాను అతని వెనక నడుస్తూ పోతున్నాడు. అయితే ఆయనగారి కెంతో భయంగా వుంది. ఆ సరస్సు దాటితే మంచి గుర్రం యిస్తానన్నాడు. సగం దూరం వెళ్లారు. ''ఇదుగో, చూడు. నన్ను క్షేమంగా తీసుకెళ్ళేవో ఆవు దూడనిస్తా'' నన్నాడు. ఇంకొంత దూరం వెళ్ళేసరికి పక్క గ్రామంలోని దీపాలు కనిపించాయి. ''ఇంకొంచం ఒళ్లు వంచి కష్టపడవయ్యా. నీకో గడియారం వస్తుంది'' అని చెప్పాడు. ఒడ్డుకు అరవై గజాల దూరం మాత్రం వున్నప్పుడు, బస్తా బంగాళా దుంపలిస్తానన్నాడు. ఒడ్డు చేరాక ''ఏం మనిషివయ్యా, పెళ్లి నడకలు నడుస్తూ కాలం అంతా దండగ చేసేశావు'' అంటూ జేబులోంచి ఒక రూపాయి తీసి చేతిలో పెట్టి, భూస్వామి గారు ముందుకు సాగిపోయారు!

చక్కని జవాబు

"ఏవిధంగా ప్రమాణం చేస్తావు — దేవుడి పేరిటా, మరోలాగా?" అని కోర్టువారు ప్రశ్నిస్తారు కార్మికుణ్ని.

"నేను నిరుద్యోగిని" అని కార్మికుడు జవాబిస్తాడు.

అది విని కె. గారు (బ్రెఖ్ట్ హాస్య పాత్ర) అంటారిలా: "ఆ కార్మికుడలా చెప్పాడంటే, అతని ఏకాగ్రత చెడిందని మాత్రమే అనుకోకూడదు. ఈ జవాబుతో అతనందరికీ తెలియ జేసిం దేమిటంటే, తన ప్రస్తుత స్థితిలో అలాటి ప్రశ్నలకూ, బహుశా ఆ కోర్టు వ్యవహార మంతటికీ అర్థం పర్థం లేదనే!"

పునర్దర్శనం

కె. గారిని బహుకాలంగా చూడని మిత్రుడొకడు ఆయన్ని చూసి, "మీ రసలేం మారనే లేదు!" అని ఆశ్చర్య పడతాడు.

"అలాగా!" అని కె. తెల్లబోయాడు.

నచ్చజెప్పే ప్రశ్నలు

కె. గారి ఉవాచ: "మన సిద్ధాంతాలు అందర్నీ బెదరగొట్టేయడానికి, మనం అన్ని ప్రశ్నలకీ జవాబు చెప్తామనడమే కారణ మనిపిస్తోంది నాకు. మన ప్రచారం మరింతగా వ్యాపించాలంటే, మనకు ఏమాత్రమూ జవాబులు తెలియని ప్రశ్నల జాబితాను తయారు చెయ్యలేమా?"

యుద్ధారంభంలో (జర్మన్) కార్మిక స్త్రీ తన కుమారునితో

"మీరు వెళ్తున్నది మీ యజమానుల నెత్తురు వ్యాపారాన్ని కొనసాగించేందుకేనా?

మీ ముందు శత్రువుల ఫిరం
సైన్యాధికారుల పిస్తోళ్లు మీ వెనుక
మరవబోకండి నేను చెప్పేది —
మీది కాదు మీ యజమానుల ఓటమి
వారి గెలుపు మీది కాదు!"

ఇద్దరు

దద్దరిల్లింది భూమాత ఆయన న
కకు; దద్దరిల్ల లేదు భూమాత యీయ
నడకకు. ఆయన వచ్చాడు — లో
మంతా చీకటి! ఈయన రాక యిచ్చిం
వెలుగునే!

హిట్లర్ యుద్ధ సమాధి మీద రా

నాన్నా, నువ్వు నన్ను సైనికుణ్ణ
నిచ్చావు!
అమ్మా, నువ్వు నన్ను దాచి పెట్టలేద
అన్నా, నువ్వు నాకు తప్పు సల
యిచ్చావు!
అక్కా, నువ్వు నన్ను నిద్ర లేపలేద

లోకం పోకడ

తన సొమ్ము ఎత్తుక పోయార
దొంగ అరుపు!
తన ప్రాణానికి ముప్పని హంతక
ఫిర్యాదు!

అబద్ధాల కోరు నమ్మడు ఎవరి మాట

కంచంలో రవ్వంతైనా మిగల్చని తి
పోతు ఉపదేశం:
కూలీ నాలీ జనం రాళ్ళే తినాలి!

ఎవరు నీ శత్రువు?

నీ నోటి దగ్గరి ఆఖరి ముద్ద
మింగేసిన అన్నార్తుణ్ని నీ శత్రు
టావు!
ఏనాడూ ఆకలంటూ ఎరగని తిండి
దొంగను పలెత్తు మాటయినా అన